పిట్టకథ:

# ఉత్పత్తికోపం

రచన: శ్రీ నండూరి రామమోహనరావు

తెల్లవారింది. అమ్మలేచి, పాపాయి నిద్రపోతున్నాడనుకుని ఇంటి పనులు చేసుకోవటానికి లోపలికి వెళ్ళింది. అమ్మ అటు వెళ్ళగానే పాపాయి కళ్లు తెరిచి ఆకాశంకేసి చూశాడు. తెల్లటి మబ్బులు చల్లటి గాలికి పుషాగుగా పరుగులెత్తుతున్నాయి. కాకులు, పిచ్చికలు, గోరింకలు కేరింతలు కొడుతూ అటూ యిటూ తిరుగుతున్నాయి. పాపాయి యిదంతా చూసి కిలకిలా బోసి నవ్వు నవ్వాడు.

ఒక బంగారు పిచ్చిక వచ్చి పాపాయి మంచంపట్టెమీద వాలింది "కిచి కిచ్, కిచికిచ్" అన్నది. పాపాయి "ఏమిటీ" అన్నాడు.

"నీకు మా భాష అర్థమవుతుందా?" అన్నది పిచ్చిక.

"కాకు మీ భాషే అర్థమవుతుంది. మనుషుల భాష అర్థంకాదు" అన్నాడు పాపాయి.

"అయితే మా యింటికి వస్తావా?"

"ఎక్కడ మీ యిల్లు?"

"అదిగో దూరాన కనబడుతున్నదే కొండ, అక్కొండ కవతల, కోన లోపల, చెరువుగట్టున, చెట్టుకొమ్మన వున్నది మా యిల్లు. అక్కడెంత బావుంటుందనుకున్నావు? మనుషులెవ్వరూ అక్కడికి రారు. అన్నీ పక్షులే. చెరువునిండా తామరపువ్వులు, ఎర్రటి కలువ పువ్వులూ పూస్తాయి. ఆ పువ్వుల్లో తుమ్మెదలు నిద్రపోతాయి. ఆ తుమ్మెదలు జుమ్మని పాటపాడుతుంటే మేమంతా చప్పుడు చెయ్యకుండా వింటాం. మా యిల్లెంత తమాషాగా వుంటుందనుకున్నావు? నువ్వు వెయ్యకుండా వెచ్చగా వుంటుంది నువ్వు వస్తావా, నాతో పాపాయీ?"

పాపాయి కాస్త ఆలోచించి, "నేను రా" నన్నాడు.

"ఏం, ఎందుకురావూ? ఇక్కడకంటే అక్కడే హాయిగా వుంటుంది" అన్నది బంగారు పిచ్చిక.

"నాకు మా అమ్మ వొళ్ళోనే బావుంటుంది మా అమ్మ నాకు వెచ్చటి పాలిస్తుంది. కమ్మటి ముద్దులు పెడుతుంది. నన్ను మా అన్నయ్య కొడితే ఎత్తుకుని లాలిస్తుంది. నిద్రపోయే టప్పుడు చిచ్చి కొడుతూ జోలపాట పాడుతుంది. నాకిక్కడే బావుంది, నేను రాను." అన్నాడు పాపాయి.

"పోన్లే రాకపోతే, నాకేం. దర్జాగా ఎగిరిపోతా. కిచికిచ్, కిచికిచ్." అంటూ రివ్వున ఎగిరిపోయింది బంగారు పిచ్చిక.

"ఎంకు ఏకుస్తున్నా" నన్నట్టు పలుకుతూ.

"నా అమ్మ గారిగ్గిరికి రాకటంలేదు. నన్నెత్తుకొని పోతేవ్వ్ వంలేదు. నాకు లోపలుస్తున్నది. నేను బంగారు పిచ్చిక యింటికిపోతాను. నా ల్లింట్లో ఎచ్చగా పడుకుని, తుమ్మెదలపాటలు వింటాను. నేనిక్కడ ఎవ్వరికీ అక్కర్లేట్టుంది. నేను వెళ్లిపోతే, అప్పుడు వీళ్లకి బాగా తెలిసి వస్తుంది, నేనెంత గొప్పవాడినో. ఇదుగో గుర్రాబిర్రెట్టూ! ఆ బంగారు పిచ్చిక నొక సారి పిలవవూ!" అన్నాడు పాపాయి.

ఇంతలోనే అమ్మవచ్చింది. పాపాయి నెత్తుకుని మంచంమీదకూచ్చుని పాలిచ్చింది. పాపాయికి వెంటనే కోపం కాస్తా పోయింది.

బంగారుపిచ్చిక మళ్లీ వొచ్చి "పాపాయీ! ఎందుకూ నన్నుపిలిచావుట; వస్తావానాతో" అని అడిగింది.

"నేనురాను పోవాయ్. మా అమ్మ వొళ్ళోనే నాకు బావుంది." అని అంటూ పాపాయి కిలకిల నవ్వాడు. అమ్మకి పాపాయీ, పిచ్చికలభాష అర్థంకాక తెల్లబోయిచూసింది.

బంగారుపిచ్చిక ఎగిరిపోయిం తరవాత పాపాయికి ఏంతోచలేదు. అమ్మదొడ్లోకి వచ్చి తన్నుచూసికూడా దగ్గిరికి రాలేదు. నాన్న దూరంగా ఆరుగుమీద కూచ్చుని మొహం కడుక్కుంటున్నాడు. అన్నయ్య అటు పోతూ పోతూ చెయ్యి పూరుకోక మెల్లిగా తన జుట్టు పీకి వెళ్లాడు.



పాపాయికి కోపం వచ్చి, కాస్సేపు ఏడుద్దామనిపించింది. "ఆ..." అంటూ మొదలు పెట్టాడు. ఇంతలో పక్కనే వున్న గులాబీ చెట్టు కొమ్మతోపంగి పాపాయి బుగ్గ మీద ముద్దు పెట్టింది. పాపాయి అటు తిరిగాడు.

## ఎన్ని కెరటాలు?

ఒకనాడు ఒక రాజుగారి దగ్గరకు ఇద్దరు గొప్ప తెలివిగలవాళ్లు ఉద్యోగంకోసము వచ్చారు. ప్రపంచంలో తమకు తెలియని విషయమంటూ లేదనీ, తమకేదైనా ఉద్యోగం ఇప్పించవలసిందని వాళ్లు రాజుగార్ని వేడుకున్నారు. రాజుగారు వాళ్ళ తెలివితేటల్ని పరీక్షిద్దామనుకున్నారు. కాస్త ఆలోచించి, వాళ్ళకొక ప్రశ్న వేశారు. "సముద్రంలో ఎన్ని కెరటాలున్నాయో చెప్పగలరా?" అని.

వచ్చిన ఇద్దరూ ఒకరిమొహాలు ఒకరు చూసుకుని నవ్వుకున్నారు.

"మీకు కావలిస్తే రెండు రోజుల గడువిచ్చా"నన్నారు రాజుగారు.

"అక్కర్లేదు, మే మీ క్షణంలోనే సమాధానం చెప్పగల" మన్నారు వాళ్ళిద్దరూ.

"అయితే ముందు నువ్వు చెప్పు"మని రాజుగారు ఒకడిని అడిగారు.

"ఆకాశంలో ఎన్ని నక్షత్రాలున్నాయో, సముద్రంలో అన్ని కెరటాలున్నాయి" అని ఆతడు సమాధాన మిచ్చాడు.

"సరే, నువ్వు చెప్పు"మని రెండో ఆయన్ని అడిగారు.

రెండో ఆయన నదురూ బెదురూ లేకుండా, "సముద్రంలో ఉన్నది ఒక్కటే అల" అని జవాబిచ్చాడు.

కోరచూపు

రాజుగారు ఈ సమాధానాలు విని "భేష్, బాగుంది" అన్నారు. ఒకళ్ళని తన గురువుగాను, ఒకళ్లను తన మంత్రిగాను నియమించుకున్నారు.

ఎవళ్ళని గురువుగా చేశారు, ఎవరిని మంత్రిగా చేశారు అన్న విషయం చెప్పగలిగిన వాళ్ళది ఫస్టు మార్కు.

వ్యంగ్యరచన:

# ఏంటింటి ప్రణాళిక

సీ. పాపుకీపరువోలె చరచరపైపైకి
బాలభానుడుబర్వు లెత్తువేళ,
హుటాహుటీగా కాగితాలు కలం సర్దుకుని ఈజీచైరులో వ్రేలాడబడి యోచిస్తున్నాను.
శ్లో॥ శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం"
అందిస్తూ "ఏమిటంత హడావుడీగా లిఖించబోతున్నారు? అన్నది.
నేను "ప్రణాళిక" ఒకటి ప్రేమ్ చేయబోతున్నాను, అన్నాను సగర్వంగా.
"ఏం ప్రణాళిక ఏమిటి?" అన్నది శ్రీమతి.
"మన కుటుంబక్షేమాయం పెంచాలి, అందుకు ఒక "అధికోత్పత్తి ప్రణాళిక" తయారు చేయబోతున్నాను."
"మీ అధికోత్పత్తి రెండుడబ్బాలతో నన్నా పూర్తిఅవుతుందా!"
"డబ్బాలేమిటి? నీ మొఖం- అంటూ సిగరెట్ వెలిగించాను.
"కాదండీ! ఒక సిగరెటు డబ్బా ముందేకావాలా? తరువాత అమృతాంజనం డబ్బా."
"ఏదీ లేకుండా ఎలా? పెద్దపెద్దలే ఒక స్టామ్రాయాలంటే ఏళ్లకుఏళ్లు (విమానాల్లో) పయనమవుతున్నారు."
"మీ ఉత్పత్తిప్రణాళిక దశేమాసప్రణాళికా? దశవర్ష ప్రణాళికా?"
"కాదు! పంచదశ వర్ష ప్రణాళిక" అన్నాను పూటంగా ముందుకు పూనుతూ.
"అయితే, రామపాద ప్రాజెక్టు కూడా మీ ప్రణాళికలోదే నన్న మాట."
"లేదు! ఇది మన ఒక్క కుటుంబానికి మాత్రమే. అందుకనే పంచదశ వర్షాలకు పాడిగించాను."
"అయితే, మన తరానికి కాదన్న మాట? టూకీగా సెలవిస్తారూ?
"ఆ! శ్రద్ధగా వినాలిసుమా! మనపెరటి దొడ్డి వుంది! అది మొత్తం 24 గజాలు. దానిలో చ॥ గ॥ ఒకటి చొ॥ 24 బెండ మొక్కలు పెట్టాలి. మొక్క 1॥ 4 వీశెలు చొ॥ కాస్తే అవి అమ్మగా వచ్చే మొత్తం--- రు 48. మళ్లీ వాటి సందున 24 వంగలు, వాటి సందున 24 టొమాటోలు. వాటి సందున 24 గోరుచిక్కుళ్లు వాటి సందున 24 బీరపాదులు పెట్టాలి. ఆపైన పందిరివేసి 4 పొట పాదులు, 4 కాకరపాదులు, 2 చిక్కుడు పాదులు పెట్టాలి. పిట్టన్నిటి పైన యావరేజి వచ్చే అయిదేజు రు. 240లు. పందిర ఖర్చు ఎరువులు, నౌకరి ఖర్చులు 180. అధికోత్పత్తి ప్రణాళిక క్రింద 60 అయిదేజు—ఇది తాత్కాలికాదాయం, ఇహ దీర్ఘకాలిక ఆదాయంకు గాను, 2 తుమ్మ చెట్లు, 2 చింత చెట్లు కూడా పెట్టాలి.
మధ్యలో శ్రీమతి అడుగుతుని 'భళే; ఒక రాంతో ఒకటే చిక్కుడు బొక్కుడుగా పెడితే ఎట్లా కాస్తాయి? ప్లానులు ప్రానే వాళ్ళంతా తెలిసే వ్రాస్తారా?' అన్నది.
నేను 'అంతరం నేలన్నా పూరికే పోనీయకూడదు అని మన నాయకులు సదే పదే, రేడియోల్లో చెపుతున్నా, ఈప్రజలకు బుద్ధి లేదు. మొన్న ఒక నాయకుడు రాత్రింబగళ్లు యమారపంగా వృత్తి యమవలా? ఇంతేకాదు నాప్లాను ప్రకారం మన పశుపులంలో పరిపుష్టులున్నట్టు చెయకు నాడం చాలి. పరిపు కలిసి ముప్పిల్లి పెరుగుతాయి.'
'ఛేష్; అపోషంగావుంది మీ ప్లాను. నెహ్రూగారుమాస్తే మీరు తప్పకుండా వ్యవసాయ మంత్రులౌతారు.
'నీవు అనారోగ్య శాఖామంత్రి ణివై, అంతర్జాతీయ సమావేశాలకెనుతి, ఔదువుగానిలే; విను మన మొండిగోడపైన గరిక పెరగదూ? ఆగరిక రోజుకు ఒక పౌను చొ॥ పచ్చడిచేసుకుతింటే 9 మాసాలకు సరిపోతుంది.
'పచ్చడెందుకండీ; దండుగ? రోజూ కాసేపు మేస్తే బాసుంటుంది.'
"ఛీ! నోరుముయ్; నీకేమి తెలుసు? పూర్వం ఒకప్పుడు గాంధీజీ ఏమన్నారో తెలుసా? 'ఆంధ్రులు గడ్డివంటకాలు తిని జీవించగల ప్రజ్ఞావంతులు' అని మెచ్చుకున్నారు."
'అయితే ఆంధ్రులకు గడ్డి (వంటకాలు) తినడంలో ఆలిండియా ఖ్యాతి వుందన్న మాట?'
'మహాత్ముడు చెప్పాడు కాబట్టి నాప్లానుల్లో అది కూడా తప్పకుండా వుండవలసిందే, ఆపైన మొండిగోడలకు, చిలగడం, కర్ర పెండలం పాకిస్తే మన కుటుంబాన్ని మనవర్తి యావత్తూ పెళ్ళిపోతుంది. మొన్న ప్రధానమంత్రికూడా, కర్ర (పెండలం) తిని, బియ్యం పొదుపు చేయుచున్నారు.
అందుకనే నాప్లాను ప్రకారం కర్ర (పెండలం) తినాలిసిందే నంటున్నాను.

వారానికి మూడుపూటలు
పస్తువుంటే కలిసివచ్చేది 0_5_0
0_11_0
ఉపవాసంరోజు,
కాఫీహోటల్ టిఫిన్ 0_5_0
దినవారీ భోజనం ఖర్చు 1_0_0

ఇంట్లో కాఫీల క్రింద పాలు, పొడి, పంచదార, 1_1_0. నా "పెరననల్" ఎక్స్ పెన్సెస్, కాగితాలు, పత్రికలు, సిగరెట్లు, సాదర్లు (బజారు) 2_2_0. మొత్తం 4_3_0.

సంవత్సరానికి—రు. 1440

విద్యాశాఖ క్రింద: పంతులు జీతం 0_4_0. పుస్తకాలు వగైరా మొత్తం సంవత్సరానికి 5. ఆరోగ్యశాఖక్రింద_5.

అల్ మోస్టుఅల్ = 1450

శ్రీమతి అందుకుని "ఉపవాసం అన్నారే?, అదేమిటి?" నేను "వారానికి మూడుపూటలు ఏకాదశీ వ్రతం జేస్తే అన్నెం, పున్నెం, రెండూ కలిసొచ్చి, ఆహారం సరిపోతుంది. అంతర్జాతీయ ఆహార కమిటీ ప్రముఖుడు, మొన్న ఇండియా అంతా (విమానాల్లో) కలయజూచి ఏమన్నాడో విన్నా? వారానికి ఒక రోజు ఉపవాసిస్తే, భారతదేశంలో ఆహారం సరిపోతుంది" అని.

"తెల్లాడిమాటలు ఎవరుఖాతాలోచేస్తారు లెండి"

"పంజాబు గవర్నరు మన (నల్ల) ఆయనేగా? ఆయనకూడా వారం వారం పస్తుండమన్నాడు."

"పెద్దలు సెలవిచ్చింది వారానికి ఒక రోజైతే, తమరు ఇంకా పెంచేరేం?"

"నేను కొంచెము ఆధ్యాత్మికంకూడా జోడించి ఒకటిన్నరకు పెంచాను పూర్వం ఒక యజ్ఞభోక్త ఏనున్నాడంటే, "దశమినాడొక భుక్తము ధరణిలోనా" అని. దీని తాత్పర్యం రూ దుపూటలన్నమాటేగా?"

"అబ్బో! మూడు పూటలు ఎట్లా లండి..."

"ఓసి! నీ దుంపతెగ!! పూర్వమొక క్షత్రియుడు ఏమన్నాడో విను! "హరినామకీర్తనాహార పానము లుండ ఆకలి దప్పుల కవలనేల?" అని ఆ మహాను భావుడు హరినామ సంకీర్తనాంతంలో మునిగి ఏకీభవించి ఆకలి మరిచిపోయి వుండాలి. మనంమాత్రం, "సాయి బాబా" భజనలోపడి ఆకలిమర్చిపోలేం? అంతేగా వుండలేకపోతే కాఫీహోటల్ టిఫిన్ "శాంక్షన్" జేశాలే! ఇదమానం పిడి నను; ఇకపోతే, ఒక కారు (విమానం కాదులే) కొనదలిచాను. దాని ఖరీదు

(11-వ పేజీ చూడుడు)

## శ్రీ సూరపనేని సుబ్బారావు

ఇక పోతే, గోధుమపిండి, వేరుశెనగ పిట్టు, కలిపితింటే శ్రేష్ఠమని, సైంటిస్టులే చెపుతున్నారు. అందుకని నా ప్లానులో ఆముదపుపిట్టు, పొగవిత్తుల పిట్టు కూడా జేరుస్తున్నాను.

"అంతకన్నా చిట్టు- ఎండుగడ్డి పూర పెట్టి తింటేనో? మరీశ్రేష్ఠం గాదూ?

"నాన్సెన్సు! ఎండుగడ్డి డిప్రెషన్‌లో పడింది. రాయలసీమలో గొడ్లకే, మేత లేక మలమలమాడిచస్తున్నాయి. అంచేత మనుష్యులకు పరిపుష్టి లేదు. పనికివచ్చే పశువులు ఎల్లాగున్నా, ముసలిగోవుల్ని నుంచేకాపాడాలి. అది హిందూధర్మం. ఇకపోతే మనకుటుంబ ఖర్చులు యీ విభాగంలో వుంచదలిచాను.

మన జనసంఖ్య 5. రెండు అరలు గాబట్టి సుమతి వేస్తే మొత్తం 4.

4 × 4=16 బొన్నులు రేషన్ బియ్యం ఖరీదు 0_6_6
4 × 2=8 బొన్నులు జొన్నలు ఖరీదు 0_4_6
సెయ్యి గూనె వగైరా ఖరీదు 0_1_0
రాత్రిపూటకు (సెహ్రూగారి మాటప్రకారం) అరటి పండ్లు (కుప్పలు) 1 డ. 0_2_0
0_14_0

(12 పేజీ చూడుడు)

3

కాంగ్రెస్ నాయకుడు శాయన్నారావుకు, మహా ప్రతిభాశాలి వెంకటరావు వ్రాయు విషయ పరంపర

సోదరా!

నన్ను పంతులుగారినీ, 'మహాంజత్రీ' వగైరా అనీ, 'ఆర్యా' అనీ, 'మీరు' అనీ, ఈరకంగా గౌరవ పురస్సరంగా, ఈ ఉత్తరంలో సంబోధించలేదని బహుశా నీకు నామీద మంటగా వుండొచ్చు. కాని నేను నిన్నట్టా సనేమీ గౌరవించదలచలేదు. కారణ మేమిటంటే ఆ పద్ధతి ప్రజాస్వామిక సూత్రాలకూ సర్వమానవ సమానత్వానికీ కేవలంవిరుద్ధం. సర్వమానవ సమానత్వం ప్రాతిపదికగాగల ప్రజాస్వామికంలో ఎవడూ, దేన్నీ గౌరవించకలసిన పనిగాని, మన్నించవలసినపనిగాని లేదు. ఎవడికి వాడేగొప్ప. ఎవడికివాడే అధికారి. పైగా ఒకడు మరొకణ్ణి గౌరవించటం చాలానీచం. అలా తను ఒకడికంటే హీనుణ్ణని, లొచ్చుమనిషికింద తనవలెనే జనుకట్టుకుని మరొకడికి కైవారాలుచేసే లేక మనుష్యుల్ని చూస్తే నాకు చాలా అసహ్యం. సర్వమానవసౌభ్రాతృత్వానికీ, ప్రజాస్వామిక సిద్ధాంతానికి అరకంమసిషి పరమ శత్రువు. అట్టివాణ్ణి, ప్రజాస్వామిక ప్రభుత్వమే దైనా సరే ఎంటనే ఉరకంబానికో, కాన్సెంట్రేషన్ కాంప్రతో పంపటలకి వుంటుంది. పైగా ఇలాంటి 'ఇయాగో' రకం మనుషులు చాలా ప్రమాదకరమైన జంతువులు. వీమంటే కాస్త ఊబ్బేస్తే ఉబ్బిపోయే అమాయకపు రబ్బరుతిత్తిరకం మనుషు లెవరైనా దొరికితే వాళ్ళకి నిండాగాలెక్కించి 'డామ్మున పగిలిపోయేలా చేస్తారు.

పైగా నీ విషయంలో నేనట్లాంటి పరుసు నాడకపోవటానికి గల ప్రత్యేక కారణ మేమిటంటే నువ్వేదో కాస్తో కూస్తో తెలివితేటలు గల బుర్రవనీ, మెరమెచ్చుల కుబ్బపోయి తబ్బిబ్బయ్యే నీచపు జేరకాశనవు కావనీ, ఇంకా నాకు కొంత అభిప్రాయం యేర్పడింది. నా అభిప్రాయం విషయంలో ఇంకా కొన్ని అదనపు నిరూపణలు లభిస్తేనే గాని యాథి కయ్యలానికి వీల్లేక పోయినా, జనవాక్యం ఆదోటి అలా వుంది. 'జనవాక్యంకు కర్తవ్యం' అన్నాడు గనకనూ, పైగా ఇది అధిక సంఖ్యాక నిర్ణయం ప్రకారం సర్వకార్యక్రమాలూ నిర్వహించబడవలసిన ప్రజాస్వామిక దేశం గనకనూ నీ తెలివితేటల విషయంలో నా కెల్లాంటి అపనమ్మకాలున్నా వాటినన్నిటినీ పక్కనుంచుకుని, ప్రజాస్వామిక సిద్ధాంతాలలో బలమైతత్వమైన నమ్మకం వున్నవాణ్ణి గనక, జనవాక్య నిర్ణయంప్రకారం నువ్వు తెలివిగలవాడవనే విషయాన్ని అంగీకరించుకున్నాను.

ఇంతకూ వ్రాయవలసినవిషయ మేమిటంటే:

నువ్వు యీ ప్రాంతంలోవున్న కాంగ్రెస్ నాయకుల్లో ఒకడవనీ కాంగ్రెస్‌లో నీతాలూకు సుతా ప్రస్తుతం అధికారం లో వున్నదనీ, మంత్రి పదవులు యిప్పించే విషయంలోనూ, సుప్రీం బర్తరఫ్ చేయించే విషయంలోనూ, సంస్థానాధికారివనీ తెలిసింది. తెలియడమంటే దొంగ వార్తలూ, నీలివార్తలను సృష్టించే యేకోనాటురకం వార్తా సంస్థలన్ల తెలిసిందనుకోకు. నమ్మదగిన అధికారులన్ల తెలిసింది. నమ్మదగిన అధికారులన్లంటే, మా బాబాయీ, మేనమామా, మా బావమరిదీ ఇత్యాదయిన. తెలిస్తే, ప్రస్తుతం నాహక్కుడా ఒక మంత్రిపదవి అత్యావసరంగా కావలసివున్న కారణంగా యీ వుత్తరం వ్రాస్తున్నాను.

అయితే, నాకు పట్టుకున్న పెద్ద సందేహ మేమిటంటే, ఈ ప్రజా స్వామిక దేశంలో ఇంకా యీ నాయకత్వాల హంగూ మా యేమిటో అని? నాయకుడు, అనుచరులూ అన్నతేడా యెప్పుడు వున్నదో ఇంకా సర్వమానవ సమానత్వం అంటూ వుండటానికి అవకాశ మెలా వుంటుంది? నన్నడిగితే అసలు ప్రజాస్వామిక సిద్ధాంతాలు అనుసరించే దేశమేదీనా వుంటే అసలు, ఆదేశంలో ఇసిమీ ప్రభుత్వమనే దేదీ వుండటానికి వీల్లేదంటాను. ఇలా తులూ, పాలకులూ అన్నదై విద్యం ప్రజాస్వామిక సిద్ధాంతాలకూ, సర్వమానవ సమానత్వ సిద్ధాంతాలకు కేవలం విరుద్ధం. అయితే ప్రజలంతా ఈ పద్ధతిని అంగీకరిస్తున్నారు. ప్రజానిర్ణయ సిద్ధాంతాన్ని అంగీకరిస్తున్న వాణ్ణి అవటం చేత ఈపద్ధతికి నేనూ అంగీకరించి తీరస్తున్నది. ఎవ్వరైనా ప్రజాస్వామిక సిద్ధాంతాలకూ నాయకత్వాల అస్తిత్వానికి యెక్కడా పొంతన లేదనే మాటమాత్రం సత్యం. నీవు నిజంగా ప్రజా స్వామిక నాయకుడవైతే నీ నాయకత్వానికి వెంటనే ఒక రాజీనామా పారెయ్. పదులు కునే పక్షంలో, జానంతటికనికి కర్పూరంలా గాలి పోతుంది. చివరికి పోకముందే లోంచరపడి గౌరవంగా నీయం

(11-వ పేజీ చూడుడు)